ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 272 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 7 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

## అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా

**అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం**

**ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజనల్ సిటీ అన్న రేవంత్**

**రెండో అతిపెద్ద ప్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం**



**హైదరాబాద్, జనవరి 6(ప్రభాత ఉదయం):** ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే పోటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా ..మిగతా 2లో



## చర్లపల్లి రైల్వే స్టేషన్

# ప్రారంభోత్సవం

### కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ

### ప్రధాని మోడీకి సిఎం రేవంత్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 6 (ప్రభాత ఉదయం):** కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమి సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల ..మిగతా 2లో



## చైనాలో హ్యూమన్ మెటానిమో వైరస్

**విజృంభణతో భారత్ అప్రమత్తం**

**శ్వాసకోశ వ్యాధుల మాదిరే ఉంటుందని వెల్లడి**

**ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ**

**కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన**

2

# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

### తొమ్మిది మంది భద్రతా బలగాల హతం

### మరో ఆరుగురి పరిస్థితి విషమం

### బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు



**రాయపూర్, జనవరి6 (ప్రభాత ఉదయం):** ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు ..మిగతా 2లో

# కేటీఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు

### ఈనెల 9న విచారణకు హాజరుకావాలని ఆదేశం



**హైదరాబాద్, జనవరి 6 (ప్రభాత ఉదయం):** ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోమారు నోటీసులు జారీ చేసింది. గచ్చిబౌలి ఓరియన్ విల్లాలో కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

**కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై రేపు హైకోర్టు తీర్పు :**

ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై న్యాయస్థానంలో వాదనలు ఇటీవలే ముగిశాయి. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు రేపు(మంగళవారం) ఉదయం 10.30 గంటలకు తీర్పు వెలువరించనుంది.

**ఈడీ ముందు హాజరుకు మరింత సమయం కోరిన కేటీఆర్ :**

ఫార్ములా-ఈ కేసులో విచారణకు ..మిగతా 2లో

# ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

### పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత

### ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ



**హైదరాబాద్,జనవరి 6 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ ..మిగతా 2లో



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కొలను హనుమంతు రెడ్డి

## సిసి రోడ్ పనులను పరిశీలించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 6 (ప్రభాత ఉదయం) ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్ నిర్మాణ పనులను నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ వారిని అడిగి తెలుసుకొని నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీనగర్ బస్తి వాసులు, వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్.ఎం. సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు, న్.ఎం. సి అధికారులు పాల్గొన్నారు.



## క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేస్తాయి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్‌లో,జనవరి 6 (ప్రభాత ఉదయం) విద్యార్థినీ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరతో దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంపొందింప చేస్తాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో చింతల్ హెచ్ఎంటి గ్రౌండ్స్‌లో ఇంద్రగాంధీ ఎన్ ఎస్ యు ఐ స్మారక క్రీడా పోటీలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అనేక పాఠశాలలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి. ఈ క్రీడా పోటీలను కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో ప్రతి సంవత్సరం ఈ క్రీడలను నిర్వహిస్తున్న గొల్ల జాన్, ఎన్ఎస్‌యుఐ బృందాన్ని అభినందించారు. మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ విధంగా క్రీడలను నిర్వహించడం కొనసాగించాలని తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ తరపున గొల్ల జాన్ అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం, సంస్థను రాష్ట్ర స్థాయిలో బలోపేతం చేయడం నేను గమనిస్తున్నానని, ఎన్ ఎస్ యు ఐ లో జాన్ నిజమైన నిబద్ధత నాయకుడని అన్నారు.

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

**మొదటి పేజీ తరువాయి...**

హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.



## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

**మొదటి పేజీ తరువాయి...**

మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్- బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఉ తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

# చైనాలో హ్యూమన్ మెటానిమో వైరస్

**న్యూఢిల్లీ/హైదరాబాద్,జనవరి6(ప్రభాత ఉదయం):** చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల




పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## కేటీఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**

హాజరయ్యేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్-ఈడీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సమయం కోరారు. కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని హైకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు రిజర్వ్‌లో ఉందని న్యాయస్థానం తీర్పు వెలువరించేంతవరకు సమయం ఇవ్వాలని కోరారు. రేపు విచారణకు హాజరు కావాలని తనకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన కేటీఆర్ ఈ మేరకు ఈడీకి సమాధానం పంపారు.

**సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై ఏసీబీ క్లారిటీ :**

మాజీ మంత్రి కేటీఆర్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో రాయదుర్గం ఓరియన్ విల్లా దగ్గర హడావిడి నేలకొంది ఎటువంటి సోదాలు జరగడం లేదని ఏసీబీ ఉన్నతాధికారులు నోట్ రిలీజ్ చేశారు. అరున్నర ఏడు గంటల మధ్యలో ఇద్దరు ఏసీబీ అధికారులు రాయదుర్గం ఓరియన్ విల్లాస్‌కు వచ్చి తొమ్మిదో తేదీన ఏసీబీ కార్యాలయంకు రావాలని కేటీఆర్‌కు నోటీసులు అందజేశారు

**ఏసీబీ కార్యాలయం వద్ద నాటకీయ పరిణామాలు :**

ఫార్ములా ఈ-రేసు వ్యవహారం కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో విచారణ కోసం సోమవారం ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకున్నారు. న్యాయవాదితో వస్తున్న కేటీఆర్‌ను పోలీసులు అడ్డుకోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఏసీబీ కార్యాలయానికి న్యాయవాదికి అనుమతి లేదని బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి కేటీఆర్‌కు వివరించారు. న్యాయవాది అనుమతి నిరాకరణపై రాత పూర్వకంగా ఇవ్వాలని పోలీసులను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు. తన వాదనను ఇప్పటికే హైకోర్టుకు వెల్లడించామని ఆయన తెలిపారు. న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసిందని ఏసీబీ అధికారులకు కేటీఆర్ వివరించారు. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతోనే ఏసీబీ ఆఫీస్‌కు వచ్చామని కేటీఆర్ అన్నారు. న్యాయవాదిని తీసుకెళ్లడం రాజ్యాంగపరంగా తనకు ఉన్న హక్కు అని వివరించారు. న్యాయవాదిని అనుమతించబోమని ఏసీబీ వాళ్లు చెప్పాలని కానీ పోలీసులు ఎందుకు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

**సంక్రాంతికల్లా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు**

**ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి**

**వరంగల్, జనవరి 6 (ప్రభాత ఉదయం):** రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ




సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.



## చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

**మొదటి పేజీ తరువాయి...**

అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు-సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్-సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

## ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

**మొదటి పేజీ తరువాయి...**

చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

# చైనా మాంజా ఉరి తాళ్లను తెంపేద్దాం

## నిషేధిత మాంజా అమ్మకాలను అడ్డుకుందాం ప్రమాదకరమైన మాంజా పై జన చైతన్య కార్యక్రమాలు

బుద్వేల్, జనవరి6(ప్రభాత ఉదయం) మనుషుల ప్రాణాలను బలిగొంటు, పక్షులకు ఉరితాడుగా మారిన సింథటిక్ నైలాన్ చైనా మాంజా నిషేదం అమలు లో కాలనీ వాసులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ముందుకు రావడం సంతోషకరమని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ అన్నారు. చైనా మాంజా నిషేదం అమలు కోసం రాష్ట్ర అటవీశాఖ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతుగా నిలవాలని, నిషేదిత మాంజాను అడ్డుకోవాలని అత్తాపూర్ పరిసర కాలనీ సంఘాలు, చింతకుంట పార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రణవభక్త సమాజం సభ్యులు సోమవారం చింతకుంట పార్కులో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ పాల్గొని సింథటిక్ నైలాన్ గ్లాస్ కోటెడ్ మాంజా పై అటవీ శాఖ అధికారులు రూపొందించిన పోస్టర్లు విడుదల చేశారు. అత్యంత ప్రమాదకరమైన చైనా మాంజా నిషేదం అమలుకు పౌర సమాజం. ప్రభుత్వ యంత్రాం గంతో కలసి రావాలన్నారు. ప్రజలతో పాటు పక్షుల ప్రాణాలను హరిస్తున్న చైనా మాంజా అమ్మకాలను, వాడకాన్ని అడ్డుకోవాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు అటవీ శాఖ అధికారులతో పాటు పోలీసు, జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం ఇచ్చి ప్రమాదకరమైన చైనా మాంజా కనబడకుండ ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త, సీనియర్ జర్నలిస్టు మ్యాడం మధుసూదన్, వివిధ పార్టీల నాయకులు ఎం.కొమురయ్య, ఎన్.మల్లారెడ్డి, జె.జగన్మోహన్ రెడ్డి, నల్లింగ్ రమేశ్, పవన్ అగర్వాల్ పాల్గొన్నారు.



చైనా మాంజా ను అరికడదాం అంటు అటవీ శాఖ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్, తదితరులు


అత్తాపూర్‌లోని లక్ష్మీ రామ్ హారన్ అపార్ట్ మెంట్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న అపార్ట్ మెంట్ వాసులు

## లక్ష్మీరామ్ హారన్ అపార్ట్‌మెంట్‌లో మెగా హెల్త్ క్యాంప్

బుద్వేల్, జనవరి6(ప్రభాత ఉదయం): గచ్చిబౌలి కిమ్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో అత్తాపూర్ లోని లక్ష్మి రామ్ అపార్ట్మెంట్ ఆవరణలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. లక్ష్మీరామ్ హరన్ అసోసియేషన్ పర్యవేక్షణలో నిర్వహించిన వైద్య శిభిరంలో చిన్నారులతో పాటు యువకులు, పెద్దలు పాల్గొన్నారు. అత్యంత ఖరీదైన హృదయ సంబందమైన వ్యాధులతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంప్ కో ఆర్డినేటర్ రాజేశ్, డాక్టర్ శీరిష్ లు వైద్య సేవలు అందించారు.


వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న అపార్ట్ మెంట్ వాసులు


మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

## అభివృద్ధి చేసింది టిఆర్ఎస్... తామే చేశామని చెప్పుకుంటుంది కాంగ్రెస్: మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

**నాడు కేటీఆర్ రాజేంద్రనగర్ సర్కిల్ హసన్ నగర్‌లో ఫ్లైఓవర్ పనులకు ప్రారంభం.. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఫ్లైఓవర్‌ను ప్రారంభించలేకపోయినా బీఆర్ఎస్ ప్రభుత్వం.. హైదరాబాద్ నుంచి ఫ్లైఓవర్ ప్రారంభించడం బాధాకరం.. మాజీ కౌన్సిలర్ వెంకటేష్**

రాజేంద్రనగర్,జనవరి06(ప్రభాత ఉదయం) బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందని మాజీ కౌన్సిలర్ వెంకటేష్ కురుమ అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షతతో కూడిన పాలనను కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఈ ఫ్లైఓవర్ పనులను పూర్తయ్యాక మాత్రం ఫ్లైఓవర్ను హైదరాబాదు నుంచి ప్రారంభించడం బాధాకరమని అన్నారు.స్థానికంగా ఫ్లైఓవర్ పనులు ప్రారంభించే క్రమంలో హసన్ నగర్ లో నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ప్రారంభించినట్లు గుర్తు చేశారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డును రాజేంద్రనగర్ నుంచి కాకుండా హైదరాబాదులో ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు.స్థానికంగా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రారంభోత్సవ పనులను ఇక్కడి నుంచి చేయకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఈ ఫ్లైఓవర్ ఎన్నికలకు ముందే పూర్తయిందని,కానీ నాడు ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రారంభానికి ఆటంకం ఏర్పడిందని అన్నారు.సరిగ్గా సంవత్సరం తర్వాత కాంగ్రెస్ ఫ్లైఓవర్ను ప్రారంభించిందని వివరించారు.కానీ రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి ఫ్లైఓవర్ను ప్రారంభించకపోవడం మనస్థాపానికి గురి చేసిందని,ఇది ప్రభుత్వానికి తగదని అన్నారు.వివక్షతతో కూడిన పాలన చేయడం తగదని హితువు పలికారు.

## సీఎం చేతుల మీదుగా ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆరాంఘర్ చౌరస్తాలో గట్టి పోలీస్ బందోబస్తు


శంషాబాద్‌లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని అరెస్టు చేస్తున్న పోలీసులు


ఆరాంఘర్ చౌరస్తాలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

బుద్వేల్, జనవరి6(ప్రభాత ఉదయం): జూపార్కు నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు నిర్మించిన ఫ్లై ఓవర్‌కు సర్దార్ వల్లభాయి పటేల్ పేరును పెట్టాలని బీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆరాంఘర్ చౌరస్తాలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి జూపార్కు వైపు వెళ్లే ముఖ్యమంత్రి కాన్వాయ్ కు అడ్డు తగిలి నిరసన తెలపాలని బీజేపీ నాయకులు పథకం వేశారని భావించిన పోలీసులు పెద్ద ఎత్తున మొహరించారు. బీజేపీ జెం డాలతో నిరసన చేపట్టడానికి వచ్చిన కొందరు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

### ఫ్లై ఓవర్‌పై మజ్లిస్ జెండాలా.? తోకల శ్రీనివాస్ రెడ్డి

శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా బీజేపీ సమావేశంలో ఉన్న మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని సమావేశం నుంచి బయటకు రాకుండ పోలీసులు అడ్డుకున్నారు. తనకు ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం ఉందని చెప్పినప్పటికి పోలీసులు ఆయనను బయటకు రానీయలేదు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఎనిమిది వందల కోట్ల ప్రజా ధనంతో నిర్మించిన ఫ్లై ఓవర్ పై ప్రారంభోత్సవ సమయంలో ఎంఐఎం జెండాలను ఎలా పెట్టనిస్తారని ప్రశ్నించారు. వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఎంఐఎం నేతలకు వత్తాసు పలికేలా చేశాడన్నారు. నిరసన కు దిగిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని షాపుర్ లో ఉన్న శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.




### మజ్లిస్ పార్టీ స్వంత నిధులతో నిర్మించారా ? : యువమోర్చా రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి:

జూపార్క్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు నిర్మించిన ఫ్లై ఓవర్ పై మజ్లిస్ జెండాలు, బ్యానర్లు పెట్టడం బాధాకరమని బీజేపీ యువమోర్చా రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం మజ్లీస్ పార్టీకి తొత్తులాగా వ్యవహరించడం మంచిది కాదన్నారు.

### పలువురి అరెస్టు :

జూ పార్క్ నుంచి ఆరాం ఘర్ వరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పై మజ్లిస్ జెండాలు ఏంటని ప్రశ్నించడానికి ప్రయత్నించిన బీజేపీ నాయకులను పోలీసులు శంషాబాద్ లో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆరెస్ట్ అయిన వారిలో బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి , బొక్క బాల్ రెడ్డి తదితరులున్నారు.

## హిమాయత్ సాగర్ సమీపంలో ఆర్‌కే క్రికెట్ ఎరీనా ప్రారంభం




హిమాయత్ సాగర్ సమీపంలో ఆర్ కే క్రికెట్ ఏరీనా ప్రారంభంలో పాల్గొన్న అతిథులు

బుద్వేల్, జనవరి 6(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ కు చెందిన బి. రవి కిరణ్ ఆధ్వర్యంలో హిమాయత్ సాగర్ పెట్రోల్ బంకు సమీపంలో ఆర్ కే క్రికెట్ ఏరీనాను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారులు ఆడుకోవడానికి ఈ ప్రాంగణం ఎంతగానో దోహదపడుతుంది. నిత్యం బిజీగా ఉండే యువకులకు సేద తీరడానికి ఆడుకోవడానికి ఆర్ కే ఎరీనా ఉపయోగపడుతుందని నిర్వాహకులు బి . రవి కిరణ్ తెలిపారు.


విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగులు రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి అల్దాస్ జానయ్య

## బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్ అల్దాస జానయ్య

రాజేంద్రనగర్, జనవరి 6(ప్రభాత ఉదయం) ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వైస్ ఛాన్స లర్ డాక్టర్ జానయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ చైతన్య, డాక్టర్ సతీష్, డాక్టర్ ప్రశాంత్ ,మహేశ్వర్ డిప్యూటీ రిజిస్టర్ నాన్ టీచింగ్ కుమారస్వామి డిప్యూటీ రిజిస్టర్ టీచింగ్ బిక్షపతి రమేష్ కృష్ణ సంతోష్ కవిత సురేఖ టీచింగ్ నాన్ టీచింగ్ బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.


వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ను కలిసిన వర్శిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల నియామకాల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలి

బుద్వేల్, జనవరి6(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల నియామకాలలో సమర్థత, ప్రతిభతో పాటు సామాజిక న్యాయానికి ప్రాధాన్యత కల్పించాలని వర్శిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు సోమవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను కలసి విజ్ఞప్తి చేశారు. బోధన, బోధనేతర సిబ్బందికి సంబందించిన సమస్యలను కూడా సానుకూలంగా పరిష్కరంచాల న్నారు. వైస్ చాన్సలర్ ను కలసిన వారిలో డాక్టర్ బాలాజీ నాయక్, ప్రవీణ్ కుమార్, అరుణ కుమార్ తదితరులు ఉన్నారు.


టీఆర్ టీ యు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## టీఆర్టీయు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

బుద్వేల్ జనవరి6(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. విద్యారంగ బలోపేతానికి ఉపాద్యాయులు అంకితం కావాలన్నారు. తెలుగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్ టీ యు) రం గారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరపు క్యాలెండర్ ను సోమవారం మైలార్ దేవుపల్లి లోని అయన నివాసంలో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు, ఉపాద్యాయుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్టీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్, ప్రధాన కార్యదర్శి జామ కుశాల్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆఫ్జల్, నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్‌కు సర్దార్ వల్లభాయి పటేల్ పేరు పెట్టాలి

బుద్వేల్, జనవరి6(ప్రభాత ఉదయం): జూపార్క్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు నిర్మించి సోమవారం ప్రారంభిస్తున్న ఫ్లై ఓవర్ కు సర్దార్ వల్లబాయి పటేల్ పేరును పెట్టాలని ఆరాంఘర్ చౌరస్తాకు పార్టీ జెండాలతో వెళ్లిన బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులను రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సులిగె వెంకటేశ్, కార్యదర్శి ఎన్.జగన్, నాయకులు పెంజర్ల వెంకట్రెడ్డి, విజయ స్వామీ, శశికాంత్ శర్మ, మోహన్‌లు ఉన్నారు.



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో బీజేపీ నాయకులు సులిగె వెంకటేష్ తదితరులు

### నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ కు సర్దార్ వల్లబాయి పటేల్ పేరు పెట్టాలి : సులిగె వెంకటేశ్:

జూపార్క్ నుంచి శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయి నేషనల్ పోలీస్ అకాడమీ మీదుగా ఆరాం ఘర్ వరకు ఉన్న పై ఓవర్ కు సర్దార్ వల్లభాయి పటేల్ పేరును పెట్టాలని బీజేపీ ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సులిగె వెంకటేశ్ కోరారు. సర్దార్ వల్లభాయి పటేల్ చొరవతోనే శివరాంపల్లిలో నేషనల్ పోలీస్ ఆకాడమీ వచ్చిందని గుర్తు చేశారు.

## గెట్ టు గెదర్ అనురాగాలకు ప్రతీక

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి6(ప్రభాత ఉదయం)గద్వాల పట్టణంలోని హరిత టూరిజం హొటల్ లో గద్వాలలోని రోజరీ కాన్వెంట్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సహాల హరివిల్లు లా జరిగింది. పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అనురాగాలకు ప్రత్యేకంగా నిలిచారు. పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరూగా మాట్లాడుతూ.. తమ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే రీ యూనియన్ గెట్ టుగెదర్ ఫంక్షన్ ని మొట్టమొదటిసారి వీరు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉ ందన్నారు. కార్యక్రమానంతరం ఉ త్సాహంగా సంబరాలతో ఒకరినొకరు వారి యొక్క అభిప్రాయాలను, కుటుంబ పరిస్థితులను గుర్తు చేసుకుంటూ అలనాటి రోజులు జ్ఞాపకం చేసుకుంటూ ఈ ప్రోగ్రాం ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వివిధ రంగాలలో స్థిరపడిన ఉద్యోగులు, వ్యాపారులు పాల్గొన్నారు.



ప్రభాత ఉదయం



జెన్కోలో ఉద్యోగ ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న భూషణ్ సాయి

## జెన్కోలో ఇంజనీర్ ఉద్యోగం సాధించిన భూషణ్ సాయి

### రాష్ట్ర విద్యుత్ ఇంజనీర్ల అసోసియేషన్ అధ్యక్షులు పి రత్నాకర్ రావు చేతులమీదుగా ప్రవేశ పత్రం అందుకున్న భూషణ్ సాయి

కొత్తకోట, జనవరి 6(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, జ్యోతిష్యవేత్త స్వర్గీయ భానుమూర్తి, లక్ష్మీ దేవమ్మ ల కనిష్ట పుత్రిక జయశ్రీ, వినోద్ కుమార్ (డిప్యూటీ తాసిల్దార్ మూసాపేట) కనిష్ట పుత్రుడు భూషణ్ సాయి అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాన్ని సాధించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జెన్కోలో 80 ఇంజనీర్ల పోస్ట్ లలో నియామకం అయిన సందర్భంగా మంగళవారం తెలంగాణ స్టేట్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతులమీదుగా నియామక పత్రిక అందుకున్నారు. భూషణ్ సాయి జెన్కోలో ఉద్యోగం సాధించిన సందర్భంగా స్వర్గీయ భానుమూర్తి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## వట్లంపూడి తాండ వరకు బిటి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట జనవరి 6(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం వట్లంపూడి తాండ లో నాటవెల్లి పెద్ద తాండ నుండి వట్లంపూడి తాండ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి నాటవెల్లి వద్ద జాతీయ రహదారి 44 నుండి ఊరగట్టు తాండ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం నాటెల్లి తండాలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... గత పదేళ్ల పాలనలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఒక్కసారి కూడ తమ వట్లంపూడి తాండకు రాలేదని, తమ సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు కానీ ఎమ్మెల్యే జిఎంఆర్ తమ తండా మారుమూలల్లో ఉన్న, మా సమస్యలు తెలుసుకుని మా తండాకు బీటీ రోడ్డు వేయించడమే కాక, మా తండాకు విచ్చేయడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.




## మాజీమంత్రి సింగిరెడ్డి రైతన్నల గురించి మాట్లాడడం సిగ్గుచేటు

### రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూసే ప్రభుత్వం

కొత్తకోట, జనవరి 6(ప్రభాత ఉదయం) సాగులో ఉన్న ప్రతి ఎకరాకు షరతుల్లేకూండా రైతు భరోసా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12000 ఇచ్చే పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సోమవారం కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆత్మకూరులో రైతు భరోసా, ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల అమలు చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యవసాయ శాఖ మంత్రిల, స్థానిక శాసనసభ్యులుకు పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడతూ... పదేళ్లు పాలన సాగించి అధికారంలో ఉండి రాష్ట్ర మంత్రిగా ఉండి నిరంజన్ రెడ్డి జిల్లా మాజీ శాసన సభ్యులు 14 మంది ఉండి ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టకుండా బీడు వారిన ఒక ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వకుండా ఉత్తర తెలంగాణకు దాసోహం చేసి మన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి రైతులను పట్టించుకోకుండా రైతుబంధు పేరు చెప్పి రాయితీలను రద్దుచేసి, యంత్ర పరికరాలను, పంట నష్టపరిహారాన్ని రద్దుచేసి ఈరోజు రైతుల గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రజా పాలన ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ అధిగమిస్తూ ప్రజాసంక్షేమమే పరమవధిక భావించి అమలు చేస్తున్న ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. రైతులకు ఉచిత విద్యుత్తు కోసం యేటా రూ.12 వేలకోట్ల, రుణమాఫీకి రూ 20 వేల కోట్లు, రైతుల ధాన్యానికి 500 బోనస్, పంట నష్టపరిహారం ఇవ్వడం, రైతు బీమా ప్రీమియం చెల్లించడం, పంటల బీమా కోసం రైతుల పక్షాన 2500 కోట్లు చెల్లించారు. ఈ విధంగా ఒక ఏడాదిలో కేవలం రైతుల కోసం 73 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి 54 వేల కోట్ల రైతుల కోసం ఖర్చు చేసిన ప్రభుత్వం చరిత్రలో ఎక్కడ లేదని తెలియజేసుకుంటున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలతో గ్రామాలలో నిజమైన సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయి. సంబరాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నాయి పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేసి ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ఎండ కట్టాలని కార్యకర్తలకు పిలుపునిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్, రహింతుల్లా, తులసిరాజ్, బాలకృష్ణారెడ్డి, మండల నాయకుడు మణి వర్ధన్ రెడ్డి, చికెన్ వెంకటన్న, షబ్బీర్, గడ్డం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు వంశీ, కొత్తూరు వెంకటేష్, ఎండి రఫీ, రమేష్, గోపాల్ యాదవ్, ఖలీమ్, శ్రీకాంత్, యాదగిరి, బుచ్చన్న, సుదర్శన్ శెట్టి, రాజశేఖర్ రెడ్డి, ఈర్లదిన్నె శ్రీనివాస్, గజేందర్ రెడ్డి, హమాలి అంజి, అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కులాలకు అతీతంగా యంగ్ ఇండియా

# ఇండి గ్రేట్ స్కూల్ నిర్మాణం: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జనవరి 6(ప్రభాత ఉదయం)కులాలకు అతీతంగా యంగ్ ఇండియా ఇండి గ్రేట్ స్కూల్ నిర్మాణం చేపడుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.విద్యార్థుల డైట్ విషయంలో కాంప్రమైజ్ ఉండదన్నారు.డైట్ విషయంలో విద్యార్థులను ఎమ్మెల్యే జిఎంఆర్ అడిగి తెలుసుకున్నారు. డైట్ విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే నాకు ఫోన్ చేయండన్నారు.కొత్తకోట మండల కేంద్రంలో ఉన్న , తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల లో దాతల సహకారంతో త్రాగు నీరు ప్లాంట్ ను దేవరకద్ర శాసనసభ్యులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రైవేటు స్కూల్లో విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు ఉండాలన సంకల్పంతో మన పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని అన్ని రకాల వసతులు కల్పించాలని విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం పెంచడం జరిగిందని అలాగే అమ్మాయిలకు కాస్మోటిక్ 200 శాతం పెంచడం జరిగిందని తెలిపారు, విద్యార్థులకు తన ఫోన్ నెంబర్ ఇస్తూ డైట్ ప్లాన్ లో ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే నాకు ఫోన్ చేయాలని విద్యార్థులకు తెలిపారు, కళాశాల ప్రిన్సిపాల్ ఇప్పుడున్న స్కూల్ బిల్డింగ్ సరిపోవడం లేదని గతంలో అమడబాకుల దగ్గర ఐదు ఎకరాలు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడంతో, ఎమ్మెల్యేగా స్పందిస్తూ త్వరలో ల్యాండ్ విషయం కనుక్కొని అన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి త్వరలో అన్ని వసతులతో




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీ ఎం ఆర్

కూడిన స్కూల్ భవనాన్ని నిర్మిస్తానని తెలిపారు, కొత్తకోట టౌన్ లో ఉన్న బాలికల పాఠశాల విద్యార్థులు స్కూల్ భవనం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని గత బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు, ఈ సంక్రాంతి తర్వాత త్వరలో బాలికల పాఠశాల నూతన బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ ఉంటుందని ఎమ్మెల్యే గారు తెలిపారు, అలాగే మన దేవరకద్ర నియోజకవర్గంలో 25 ఎకరాలలో కులాలకు అతీతంగా దాదాపు 2500 విద్యార్థులు ఉండే అన్ని వసతులతో కూడిన యంగ్ ఇండియా సెండ్ ది గ్రేట్ స్కూల్ నిర్మాణం త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే గారిని సన్మానించిన ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో చైర్మన్లు జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ స్టడీ మెటీరియల్ పంపిణీ

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి6(ప్రభాత ఉదయం) హెల్పింగ్ హాండ్స్ వారి మెటీరియల్ పంపిణీ లో భాగంగా సోమవారం ధరూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఎన్. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా జిల్లా న్యాయసేవా అధికారి గంటా కవిత హాజరై వారి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గద్వాల తాలూకాలో మొట్టమొదటి సారి హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఇంత పెద్ద మొత్తంలో మెటీరియల్ ను తయారు చేసి తాలూకాలోని అన్ని ఉన్నత పాఠశాలలో 3 వేల మంది 10వ తరగతి గ్రామీణ విద్యార్థులకు పంపిణీ చేయడం చాల గర్వించదగిన విషయం అని తెలియజేస్తూ ట్రస్ట్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదే విధంగా విద్యార్థులందురు కూడా ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని క్రమశిక్షణ ,పట్టుదలతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను మంచిగా చదివి మార్చిలో జరుగబోయే పరీక్షలను వ్రాసి 10/10 మార్కులు సాదించి మీ తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీర్వదించారు అలాగే ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల రత్నాసింహా రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో చదుకునే పేద విద్యార్థులకు మావంతు సహాయాం చేసి తాలూకాను విద్యలో




ముందుంచాలనే ఉదేశ్యంతో విద్యార్థులకు సులభంగా అర్థం చేసుకోవడానికి ఈ మెటీరియల్ ను తయారు చేసి పంపిణి చేయడం జరుగుతుంది అని ఈ మెటీరియల్ పంపిణి కార్యక్రమానికి సహకరించిన విద్యాశాఖవారికి మరియు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ధరూర్ ఎంఈఓ రవీంద్రబాబు మాట్లాడుతూ మర్చి 20 వ తారీకు నుండి 10 వ తరగతి పరీక్షలు మొదలవుతున్నాయి కాబట్టి హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ వారు తయారు చేసి పిల్లలకు ఈ సమయంలో అందజేడం చాలాఉపయోగపడుతుందని తెలుపుతూ ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యకమంలో తహసీల్దార్, హెచ్ఎం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 8 అడుగుల కొండచిలువ పట్టుకున్న సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు చీర్లకృష్ణ

కొత్తకోట, జనవరి 6(ప్రభాత ఉదయం) మండలం లోని గుంపుగట్టు రామన్ పాడు పంపు హౌస్ పక్కన గల కెనాల్ లో గుర్తు తెలియని వ్యక్తులు వేసిన చేపల వలలో 8 అడుగుల,11 కేజీల బరువు గల కొండచిలువ వలలో చిక్కుకుంది. వలలో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న కొండచిలువ ను చూసిన రమేష్, సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు చీర్ల, కృష్ణ సాగర్ కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కృష్ణ వెంటనే రామన్ పాడు పంప్ హౌస్ దగ్గరకు చేరుకొని వలలో చిక్కుకున్న కొండచిలువను బయటికి లాగి బిగ్గరగా చుట్టుకున్న తగ్గి వైర్లను బ్లేడు సహాయంతో కట్ చేసి సురక్షితంగా బంధించారు. అనంతరం కృష్ణసాగర్ మాట్లాడుతూ... గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందులు, కొండచిలువలకు ఇతరత్రా అడవి జంతువులకు వలలు, కరెంట్ తీగలు పెట్టడం వలన ,ఎన్నో రకాలైన అడవి జంతువులతో పాటు, మనుషులు కూడా కరెంట్ షాట్ తగిలి చనిపోతున్నారు. కాబట్టి రైతులు సాంకేతికతను ఉపయోగించుకొని రసాయన మందులు పిచికారి చేయడం వలన. అడవి పందుల బెడత నుంచి పంటలను రక్షించుకోవచ్చు అని కృష్ణ సాగర్ తెలిపారు. అనంతరం బంధించిన కొండచిలువను ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, హుదూత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో ధరలు రావాలి

### జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

### పాలాభిషేకానికి హాజరుకానున్న ఎమ్మెల్యే జిఎంఆర్



జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

కొత్తకోట, జనవరి 6(ప్రభాత ఉదయం) ప్రదేశ్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కొత్తకోట మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద మంగళవారం గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, దేవరకద్ర శాసనసభ్యులుజి మధుసూదన్ రెడ్డి కి పాలాభిషేకాలతో సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి రైతులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాం

### మున్సిపల్ సంఘం యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

కామారెడ్డి, జనవరి 6(ప్రభాత ఉదయం) కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో ఇతర సంఘాల నుండి ఏఐటీయూసీ మున్సిపల్ యూనియన్ లో చేరారని మున్సిపల్ సంఘం యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి సీనియర్ నాయకులు కామ్రేడ్ దశరథ్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ సంఘం యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు అడ్వకేట్ నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవయ్య , మున్సిపల్ సంఘం జిల్లా బాధ్యులు నర్సింగ్ రావు,నిజామాబాద్ జిల్లా నాయకులు నరసయ్య , కామారెడ్డి జిల్లా మున్సిపల్ యూనియన్




ఇతర పార్టీల నుండి ఏఐటియుసిలోకి చేర్చుకుంటున్న రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి

బాధ్యతలు లక్ష్మణ్ , రాజిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ సంఘాల నుండి ఏఐటీయూసీ మున్సిపల్ సంఘంలో కార్మికులు చేరడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడడం జరిగింది. కామారెడ్డి జిల్లా నూతన కమిటీని 27 మంది తోటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆత్య పత్య క్రీడల్లో సత్తా చాటిన రంగారెడ్డి జిల్లా క్రీడాకారులు

రాజేంద్రనగర్,జనవరి06(ప్రభాత ఉదయం) అత్య పత్య ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర రాజ్య అత్యపత్య మహా మండల ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ పురుషుల,33వ మహిళల సీనియర్ జాతీయ అత్య పత్య ఛాంపియన్షిప్ లో రంగారెడ్డి జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు.ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన ఛాంపియన్షిప్లో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.సిహెచ్ నర్సింలు, జి.మనోజ్‌లు పాల్గొని మంచి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా అత్య పత్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖేష్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ అత్యపత్య క్రీడాకారుడు అమర్ సింగ్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.



ప్రభాకర్లకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా సంఘం సభ్యులు క్రీడాకారులను అభినందించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ... తమకు ప్రోత్సాహం అందినందుకే క్రీడల్లో ప్రతిభ కనబరిచామని అన్నారు.ఇదే స్ఫూర్తితో మరిన్ని పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుతామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం సభ్యులు వేముల మహేశ్వరి,మండలం మహేందర్ లాల్ సింగ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608